గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

సత్తుపల్లి రూరల్: రుద్రాక్షపల్లిలో వీధులు ఊడుస్తున్న ఎంపీడీవో, సిబ్బంది, వైరా రూరల్: వల్లాపురంలో విద్యార్థులు, వైరా టౌన్: మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 1: మండలంలోని బేతుపల్లి, రుద్రాక్షపల్లి, కాకర్లపల్లి గ్రామపంచాయతీల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఎంపీడీవో జయరాం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో గంట శ్రమదానం చేయాలని ఆదేశించడంతో గ్రామాల్లో చెత్తాచెదారాలు, రోడ్ల పక్కన పిచ్చిమొక్కలు, ప్లాస్టిక్‌ను తొలగించి డంపింగ్‌యార్డుకు తరలించారు. అదేవిధంగా బేతుపల్లిలో ఎంపీపీ దొడ్డా హైమావతి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో కృష్ణ, ఏపీవో బాబురావు, సర్పంచ్‌లు బూసి చిలకమ్మ, కాకర పర్తి శ్రీనివాసరావు, కంచర్ల రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు చైతన్య, చెన్నారావు, దాసరి శ్రీధర్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నారుగూడెంలో..

తల్లాడ, అక్టోబర్ 1: మండలంలోని అన్నారుగూడెంలో అక్టోబర్ 1న స్వచ్ఛతా హీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ మారెళ్ల మమత, పంచాయతీ కార్యదర్శి పోరళ్ల వేణు మాట్లాడుతూ స్వచ్ఛతా హీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో శ్రమదానం చేపట్టామన్నారు. అనంతరం గ్రామస్తులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఫీల్డ్‌అసిస్టెంట్ హుస్సేన్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లాడ: గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సర్పంచ్ మమత

వైరాలో..

వైరాటౌన్, అక్టోబర్ 1: వైరా మున్సిపాలిటీ చైర్మన్, కమిషనర్ ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ సూతకాని జైపాల్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల ప్రజలు చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పితాని వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సైదులు, అధికారులు అశోక్, మురళీ, జవాన్, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

వల్లాపురంలో..

వైరారూరల్, అక్టోబర్ 1: మండలంలోని వల్లాపురం గ్రామంలో ఆదివారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ శారమ్మ నిర్వహించారు. ఆర్‌ఏడబ్ల్యూఈపీ విద్యార్థులు పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, ఆర్‌ఏడబ్ల్యూఈపీ విద్యార్థినులు, ఎన్ భవిత, ఆర్ జ్యోత్స్న, కే శ్రేయ, పీ సుస్మిత, వీ సాయిపూజ పాల్గొన్నారు.

4న ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారానికి రావాలని ఎంపీ నామా నాగేశ్వరరావును ఆహ్వానించి సన్మానిస్తున్న పాలకవర్గ సభ్యులు

వైరాటౌన్, అక్టోబర్ 1: వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారం 4వ తేదీన నిర్వహించనున్నట్లు చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజును కలిసి ఆహ్వానించామన్నారు. కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యుడు కట్టా కృష్ణార్జున్‌రావు, వర్తక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్‌కు సన్మానం

చైర్మన్ మోహన్‌రావు, డైరెక్టర్ మురళిని సన్మానిస్తున్న నాయకులు

వైరాటౌన్, అక్టోబర్ 1: వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, డైరెక్టర్ వేల్పుల మురళిని వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, ఎమ్మెల్సీ తాతా మధుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ల పాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్‌రావు, మద్దెల రవి, మిట్టపల్లి సత్యం బాబు, వనమా విశ్వేశ్వరరావు, గుమ్మడి రామారావు, తడికమళ్ల నాగేశ్వర రావు, దారెల్లి పవిత్రకుమారి, బాబా సాహెబ్, మోటపోతుల సురేశ్, వేముల రవి, ఫణితి సురేశ్, నందిగామ మనోహర్, సక్కుబాయి, శ్రీనివాసరావు, రత్న రాజు, కంచర్ల నాగరాజు, రాము, కృష్ణప్రసాద్, వెంకటలాలయ్య పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 1: సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇవ్వాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథి రెడ్డి చేసిన వినతిని సత్తుపల్లిలో జరిగిన బహిరంగ సభ సాక్షిగా నియోజకర్గంలో ఉన్న ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇస్తామని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ప్రకటించిన గంటలోపే ముఖ్యమంత్రి కేసీఆర్ దీనికి సంబంధించిన జీవోను విడుదల చేయించారు. ఈ సందర్భంగా తమ విన్నపాన్ని మన్నించి దళిత బంధును అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు నియోజకవర్గ ప్రజలతరపున ఎమ్మెల్యే సండ్ర, ఎంపీ పార్థసారథిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు తగవు

కొణిజర్ల, అక్టోబర్ 1: ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు దురదృష్టకరమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం కొణిజర్లలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వై చిరంజీవి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆ పార్టీ నాయకులు సూరంపల్లి రామారావు బీఆర్ఎస్ నాయకులపై ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాల్లో అవినీతి జరిగిందని తప్పుడు ప్రచారం చేయడం కాంగ్రెస్ పతనానికి మూలమన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతుంటే ఓర్వలేక ఉనికి కోల్పోతామే భయంతో ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నాని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, నాయకులు బోడపోతుల బాబు, దొడ్డపునేని రామారావు, చల్లా మోహన్‌రావు, బండారు కృష్ణ, పొట్లపల్లి జీడయ్య, అనుమోలు శ్రీనివాసరావు, దావా విజయ్, చల్లా నర్సింహారావు, కొర్లకంటి రవి, చల్లగుండ్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వైరాటౌన్/వైరా రూరల్, అక్టోబర్ 1: బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని వైరాలోని కమ్మవారి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు వైరా టౌన్, రూరల్ అధ్యక్షులు మద్దెల రవి, బాణాల వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ నామా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సీనియర్ సిటిజన్లకు సన్మానం

సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న ఆర్డీవో అశోక్‌చక్రవర్తి

సత్తుపల్లిరూరల్, అక్టోబర్ 1: నేషనల్ సీనియర్ సిటిజన్ల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీనియర్ సిటిజన్లను ఆర్డీవో అశోక్ చక్రవర్తి ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పలుశాఖల్లో పనిచేసిన సీనియర్లు వారి సేవలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. భవిష్యత్‌లో ఎన్నికల సమయంలో మీ సేవలు మాకు ఉపయోగించాలని కోరారు. అనంతరం వారిని పూలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డు ఉద్యోగులు వైకుంఠరావు, సత్యనారాయణ, ఆర్ఐలు నరేశ్, జానీమియా, ఐదు మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

వైరాటౌన్, అక్టోబర్ 1: ఏన్కూరు మండలంలోని ఇమాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని భద్రుతండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.139.10 లక్షలు మంజూరయ్యాయని బీఆర్ఎస్ ఏన్కూరు మండల అధ్యక్షుడు బానోత్ సురేశ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఎస్టీ ప్రెషర్ డెవలప్‌మెంట్ నిధుల ద్వారా నిధులు విడుదల చేశారని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

6 నుంచి హైదరాబాద్‌లో ఫొటో ఎక్స్‌పో

నేలకొండపల్లి, అక్టోబర్ 1: ఈ నెల 6, 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లో జరుగనున్న ఫొటో ఎక్స్‌పో పోస్టర్‌ను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఫొటో, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నేలకొండపల్లిలో ఆదివారం జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. అసోసియేషన్ బాధ్యులు, స్థానిక పెద్దలు జెర్రిపోతుల సత్యనారాయణ, గొలుసు ఆంజనేయులు, వల్లాల ఉపేందర్, కొత్తకొండ వెంకట్, కైలాసపు రేణు, సందీప్, ఉన్నం బ్రహ్మయ్య, నెల్లూరి లీలాప్రసాద్, నాగుబండి శ్రీనివాసరావు, సతీశ్, మల్లికార్జున్‌రావు, గంజి బ్రహ్మం తదితరులు పాలొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందాళ

చెరువుమాధారంలో వైద్య శిబిరం విజయవంతం

నేలకొండపల్లి, అక్టోబర్ 1: భక్త రామదాసు సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో ఖమ్మం మెడ్విన్ ఆస్పత్రి సౌజన్యంతో మండలంలోని చెరువుమాధారంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరం విజయంతమైంది. ఆసుపత్రి బాధ్యులు శిబిరంలో సుమారు 300 మందికి వైద్యపరీక్షలు జరిపి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సొసైటీ బాధ్యులు, వైద్యులు ఈవూరి సుజాత, రంజిత్‌కుమార్, రవికుమార్, గెల్లా జగన్‌మోహన్‌రావు, పాలడగు పూర్ణచంద్రప్రసాద్, యలమద్ది లెనిన్, తెల్లగొర్ల లింగస్వామి, పొన్నగాని శ్రీను, కనపర్తి కోటేశ్వరరావు, ఏటుకూరి ప్రకాశరావు, గణపతిరావు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

కేజీమల్లెల సర్పంచ్ మృతి

అనంతరామయ్య (ఫైల్)

వేంసూరు, అక్టోబర్ 1: మండలంలోని కేజీ మల్లెల సర్పంచ్ పోట్రు అనంతరామయ్య ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అనంతరామయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరామయ్య మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలతో కలిసి పనిచేశారు. అనంతరామయ్య మూడు సార్లు సర్పంచ్‌గా, ఆమె భార్య ఒక సారి సర్పంచ్‌గా, కేజీమల్లెల సొసైటీ అధ్యక్షుడిగా, కాకర్ల మేజర్ అధ్యక్షుడిగా పనిచేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.